# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి పెండింగ్ కేసులు లేకుండా చూడాలి.




వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం కొండాపూర్ వలయాధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి శ్రీ పరితోష్ పంకజ్ కొండాపూర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డు లను తనఖీ చేస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్ లో నమోదు చేయాలని అన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలి





### బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం

### రెవిన్యూ , ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ

### మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు ఆదేశం

సోమవారం అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు జోగిపేట- అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై శాఖ అధికారులతో మంత్రి చర్చించారు . ఈ సమీక్ష లో బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశించారు బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి వెల్లడించారు .

# సీఎం సహాయనిధి నిరుపేద కుటుంబాలకు భరోసా

రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెటి సుధాకర్.

**రాయపోల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు పెన్నిధి, అనారోగబారిన పడినవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అపటి సుధాకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం గొల్లపల్లి, మంతూర్ గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఐలపురం స్వామి రూ.24 వేలు, ఐలపురం మహేష్ రూ.30 వేలు, మంతూర్ గ్రామానికి చెందిన జీడిపల్లి మంజుల రూ.50 వేలు విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిది అంటే పేద మధ్య తరగతి కుటుంబాల నిధి అని అనారోగ్యంతో భాదపడుతున్న పేద మధ్య తరుగుతుల వారికి ఆర్థిక వేసులు బాటు అవుతుందని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం



సీఎం సహాయనిధి చెక్కుల విషయంలో అవినీతి పాల్పడిందని విమర్శించారు. మాది ప్రజా ప్రభుత్వమని దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సహకారంతో భాదితులకు తక్షణమే అందచేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి,నాయకులు మహేష్ యాదవ్, తూర్పు స్వామి, సిద్దోల్ల స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జీడిపల్లి జనార్దన్ రెడ్డి, ఈరవైన యాదగిరి, చందు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించాలి

-శాంతియుత వాతావరణంలో దుర్గామాత ఉత్సవాలు జరపాలి

సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ

**సిద్దిపేట , సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి) :** పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య దుర్గామాత ఉత్సవాలను నిర్వహించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అని పిలుపునిచ్చారు.జిల్లాలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మండప నిర్వాహకులకు, ఆర్గనైజర్లకు పలు కీలక సూచనలు జారీ చేశారు. మండపాల ఏర్పాటు కోసం సంబంధిత పియస్, విద్యుత్ శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలని,మండపాలు రహదారులకు ఆటంకం కలిగించకుండా ఖాళీ స్థలాల్లో మాత్రమే ఏర్పాటు చేయాలని,నాణ్యమైన వస్తువులతో మండపాలను నిర్మించి మూడు వైపులా టార్పాలిన్ కప్పాలని,కరెంట్ కనెక్షన్లు నాణ్యమైన వైరింగ్తో ఉండాలని స్పష్టం చేశారు.ప్రతి మండపంలో ఇరవై నాలుగు గంటలు కనీసం ముగ్గురు వాలంటీర్లు విధిగా ఉండాలని,భక్తులను క్రమబద్ధీకరించేలా వాలంటీర్లను నియమించాలని,టపాకాయలు, అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకూడదని హెచ్చరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించు కోవాలి,బాక్స్ టైప్ స్పీకర్లనే ఉపయోగించాలని,ప్రార్థనా సమయాల్లో, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు.మండపాల వద్ద వాటర్ డ్రమ్ములు, ఇసుక, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,కొత్త వ్యక్తులు సంచరించినా లేదా అనుమానాస్పద సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని,విగ్రహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు పూర్తిగా నిర్వాహక కమిటీ బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రతీ దుర్గామాత విగ్రహాన్ని జీయోట్యాగింగ్ చేసి గూగుల్ మ్యాప్‌లకు అనుసంధానం చేస్తున్నారన్నారు . ఇందుకోసం బ్లూకోల్ట్, పెట్రోలింగ్ సిబ్బంది ప్రతి మండపం వద్దకు వెళ్లి విగ్రహ స్థానం, నిర్వాహకుల పూర్తి వివరాలు, మొబైల్ నెంబర్లు నమోదు చేస్తున్నారన్నారు.

## మండల కేంద్రంలో భారీ వర్షం

భారీ వర్షం వల్ల ఇండ్లలోకి చేరిన వర్షం నీళ్లు

**రాయపోల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయపోల్ మండల వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో భారీగా కురుస్తున్న వర్షాలకు కాలనీలు,ఇండ్లలోకి భారీగా వర్షం నీరు చేరుతుంది. కాలనీలు జలమయమయ్యాయి. ప్రజలు బయటకు వెళ్లాలని పరిస్థితి. ఎక్కడ మురికి కాలువలు ఉన్నాయో, ఎక్కడ రోడ్లపై గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితులు ఉన్నాయి. శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోతాయేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలలో సరైన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాక వరద నీరు ఇలా ఇండ్లలోకి వస్తున్నాయని, మురికికాలువలు సరిగ్గా శుభ్రం చేయక వాటిలో ఉండే చెత్తాచెదారం, మట్టి ఎప్పటికప్పుడు తీసివేయకపోవడం, ఎప్పుడో



ఒకసారి తీస్తే ఆ చెత్త, మట్టి కుప్పలను తీసివేయక అక్కడే ఉంచడంతో ఏదావిధిగా మళ్లీ ఆ చెత్త,మట్టి మురికికాలువలోకి చేరుతుంది. దానితో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీటితో మురికి కాలువలు నిండిపోయి కాలనీలు జలమయం అవుతున్నాయి. దానివల్ల ఇండ్లలోకి వర్షపు నీరు వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మురికి కాలువల మరమ్మతులు చేపట్టి ఇండ్లలోకి వరదనీరు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శంభు లింగేశ్వర స్వామి భూమికి మతల కుమ్ములాట



శంభు దేవుని పేరుపై 56 ఎకరాల భూమి సర్వేనెంబర్ 1044 వర్గల్ మండలం కేంద్రంలోని అతి పురాతనమైన మహా శైవక్షేత్రంగా పేరొందిన శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం పూర్వకాలం నుండి 56 ఎకరాల భూమి ఉండగా అందులో నుండి కొంత భూమి శ్రీ విద్యా సరస్వతి దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది అది పోగా మిగతా మిగతా భూమి ఇటు గౌడ సంఘం వాళ్లు అటు ముస్లిం వాళ్లు మాకు ఈ భూమి వర్తిస్తుంది అని మాకు కావాలని మేము దేవాలయం కట్టుకుంటామని గతంలో కూడా అన్ని కులాల వారు మేము ఇక్కడ కమ్యూనిటీ హాల్ కట్టుకుంటామని చెప్పేసి అందరూ హద్దులు పాతిన సమయంలో కొన్ని సంవత్సరాల క్రితం ఇలా జరిగినప్పుడు కలెక్టర్ స్పందించి ఎవరు ఈ ప్రభుత్వ భూమిలో దేవాలయ భూముల్లో ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదు అని తీర్మానం చేసి అందర్నీ అక్కడి నుంచి తొలగించడం జరిగినది మళ్ళీ ఆ గొడవ గత కొద్ది రోజులుగా మొదలై శనివారం రోజు రాత్రి గౌడ సంఘం ముస్లిం మతస్తులు ఇద్దరు కూడా చర్చించుకునేటువంటి సమయంలో కొంతమంది కొట్లాటకు దిగి కొట్టుకోవడం జరిగినది ఈ విషయం గ్రామం అంతా కూడా తెలుసు అయినప్పటికీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయానికి ఉండవలసిన భూమి మాకు కావాలి మాకు కావాలి అంటూ అన్ని కులాల వర్గాల వాళ్లు ఈ విధంగా శంభు లింగేశ్వర స్వామికి ఉన్న భూమిని దేవాలయానికి పరిమిత చేసి అట్టి భూమిలో ఎవరిని అనుమతించకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపట్టి దేవాలయ భూములను కాపాడాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో జరిగినటువంటి సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని దేవాలయ భూమి దేవాలయానికి చెందిన పటిష్టమైన నిర్ణయం చేసి దానికి ఎవరు కూడా ఆక్రమించకుండా బౌండరీ ఏర్పాటు చేసి దేవాలయానికి సంబంధించినటువంటి కమిటీ గాని అర్చకులకు గాని అప్పజెప్పవలసిందిగా పలువురు కోరుచున్నారు

## మంగళవారం నుంచి తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్

**హైదరాబాద్ :** ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం నుండి 26 వ తేదీ వరకు తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ జరగనుంది. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ లో ఎన్ఎస్ఎల్ లక్ష్మీ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ టోర్నమెంట్ ట్రోఫీని హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి వి కె రాజు ,ఖఋఎ అఖా అమన్దీప్ జోహ్ల్ క్రీడాకారులతో కలిసి లాంచ్ చేశారు . ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన గోల్ఫ్ క్రీడాకారులకు కోటి రూపాయల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు అమన్ దీప్ తెలిపారు .ఈ టోర్నమెంట్ లో ఒలంపిక్స్ లో పాల్గొన్న క్రీడాకారులతో పాటు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు .

# పరిశ్రమల కోసం తీసుకుంటున్న భూములకు చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

భూములు కోల్పోతున్న రైతులకు మూడింతలు నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మునిదేవునిపల్లి లో రైతుల ఆందోళన.. పరిశ్రమల కోసం భూములు తీసుకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ రేట్ కు మూడింతలు పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈరోజు కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామంలో ఐలమ్మ విగ్రహం వద్ద రైతులు ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ గారు మాట్లాడుతూ మునిదేవునిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 92 లో గల సుమారు భూమి 293 ఎకరాల భూమిని 277 మంది రైతులు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారని అన్నారు. ఆ భూములను కంపెనీలు పెడితే ఉద్యోగాలు వస్తాయి అభివృద్ధి జరుగుతుంది అని ప్రచారం చేస్తూ టిజిఐసి పేరుతో రైతుల నుండి భూములను గుంజుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు దగ్గర ఉండడం జాతీయ రహదారులకు దగ్గర ఉండడంతో కోట్ల రూపాయలలో భూమి విలువ పలుకుతుందని అన్నారు. కానీ రైతులకు ఎంతో కొంత ఇచ్చి భూములు గుంజుకోవాలని ప్రభుత్వం చూస్తుందని అన్నారు. రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ రేటుకు మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వెంటనే గ్రామసభ పెట్టి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని బలవంతంగా భూ సేకరణ చేయొద్దని అన్నారు. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో రైతుల పేర్లు అవకతవకలు ఉన్నాయి.కబ్జాల్లో ఉండి కాస్తుల్లో వారికి కూడా ఇష్టపరిహారం అందేలా చూడాలని,గతంలో పట్టా పాస్ పుస్తకాలు సర్టిఫికెట్లు ఉన్న భూప్రక్షాళన వచ్చిన తర్వాత కొన్ని పేర్లు రికార్డులలో లేవు కనుక వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగాన్యాయం చేకూరాలని 2013 చట్ట ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య,పార్టీ సభ్యుల అర్జున్, శ్రీనివాస్, మానయ్య, రాంచందర్, శీను,రైతులు కమల్ రెడ్డి,నర్సింలు,లక్ష్మారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డుపై గుంతలు పూడ్చిన అంబేద్కర్ సేన

-ప్రజల ఇబ్బందులు తీర్చేందుకే స్వచ్ఛంద సేవ



**అందోలు, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):** ప్రజల ఇబ్బందులు తీర్చేందుకే స్వచ్ఛంద సేవ చేసి గ్రామ రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చినట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు తెలిపారు. అందోల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామ ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ముందుకు వచ్చి స్వచ్ఛంద సేవ చేసారు. ట్రాక్టర్లో మొరం తీసుకువచ్చి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సభ్యులు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ గ్రామ ప్రధాన రోడ్డు గుంతల మయంగా మారిందని, ఈ మార్గం తమను కలిచి వేసిందని, అందుకే తమవంతుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా యువకులంతా కలిసి రోడ్డుపై ఏర్పడిన గుంతలను మొరంతో పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేసామని, సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు నూతన రోడ్డు వేయాలని కోరారు. ఈ సేవా కార్యక్రమంలో విద్యాసాగర్, శ్రీకాంత్, రాజు, వినోద్, జయంత్, సాయితేజ, మధు, మచ్చేందర్, అశోక్, ప్రవీణ్, హరీష్, రామచందర్, అభినందన్, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ యూత్ సభ్యులు చూపిన చొరవ, సేవా భావాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి




**సంగారెడ్డి , సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డి.ఆర్.ఓ పద్మజా రాణి కలిసి అర్జీదారుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను పరిష్కరించడంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత..

టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు



**కొండాపూర్ ప్రజా జ్యోతి** సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు పెన్నిదని టీజీఐసీ చైర్మన్ నిర్మల టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సోమవారం అన్నారు.కొండాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులు రూ. 11లక్షల 74 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్ లను టీజీఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు వెంకటేశం గౌడ్, నర్సింలు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి



**సంగారెడ్డి , సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ పండుగ ప్రారంభం

**రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు**
**తొమ్మిది రోజుల ఉత్సవాలు భక్తి, శ్రద్ధల తో కొనసాగాలి**
**బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు ... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**




**సంగారెడ్డి , సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మహిళలందరూ బతుకమ్మను ఆడి, పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాంప్రదాయ ఉత్సవం బతుకమ్మ పండుగను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాలను రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సబ్ కలెక్టర్ ఉమా హారతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భముగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారు . మహిళలు సాంప్రదాయ గా పూలతో అలంకరించిన బతుకమ్మను గౌరమ్మ కు అర్పిస్తూ కొలుస్తారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మను ఉత్సాహంతో ఆడుతూ పాటలతో పూజిస్తారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక గుర్తుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. తొమ్మిది రోజుల పాటు దైవభక్తి, ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని, అందరూ సంతోషంగా ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్ , పి డి ఐ సి డి ఎస్ లలితకుమారి , రెవెన్యూ , సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జోగిపేట- అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై శాఖ అధికారులతో మంత్రి సమీక్ష

**బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశం**
**బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం**
**రెవిన్యూ , ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశం**




**సంగారెడ్డి , సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సోమవారం అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు జోగిపేట-అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై శాఖ అధికారులతో మంత్రి చర్చించారు . ఈ సమీక్ష లో బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశించారు బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి వెల్లడించారు . రెవిన్యూ , , ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశానిర్దేశం చేశారు . భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలన్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ .అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జోగిపేట-అజ్జమర్రి మార్గంలో మంజీరా నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇరువైపులా రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మెదక్ జిల్లాలోని చిలిపిచెడ్, మండలంతో పాటు సంగారెడ్డి జిల్లాలోని అందోల్, హత్నూర మండలాల ప్రజలు జోగిపేటకు రాకపోకలు సాగించడానికి సులువుగా ఉంటుందన్నారు. ఈ మార్గంలో బ్రిడ్జితో పాటు నూతన రోడ్డు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇందుకు పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు . మత్తకేసారం రోడ్డు నిర్మాణం పనులు, కుసులూరుబిగార్లపల్లి రహదారి నిర్మాణం పనుల పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు . పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులు, విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు .ఈ కార్యక్రమం లో ఆర్ బి ఎస్ ఈ వసంత్ నాయక్ , ఏ నర్సింహులు , డి ఈ రవీందర్ , ఏ ఈ ఈ శశాంక్ , రెవిన్యూ అధికారులు ,పాల్గొన్నారు .

## వాగులో గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యం



రాయికోడ్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కుస్నూర్ గ్రామ సమీపంలోని గుర్మీల వాగులో గల్లంతయిన వ్యక్తి మృత దేహం లభ్యమయింది. పోలీసుల కథనం మేరకు.. అదే గ్రామానికి చెందిన కృష్ణ ముదిరాజ్ (44),ఆదివారం సాయంత్రం రాయికోడ్ ఎక్స్ రోడ్ చౌరస్తాలోని సంత చేసుకొని తిరిగి ఎక్సెల్ బైక్ పై వస్తుండగా మార్గమధ్యలో గల వాగు బ్రిడ్జి వద్ద గుంతలను తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో పడి కొట్టుకొని పోయాడు. చీకటి, వర్షం కారణంగా వెతికెందుకు సాధ్యం కాలేదు. ఉదయం అతని ఆచూకీ గురించి పోలీసులు, ఎన్డిఆర్ఎఫ్ బృందం మరియు గ్రామస్తుల సాహాయంతో సహాయక చర్యలు చేపట్టగా ఉదయం 11 గంటలకు మాడవాగు దగ్గర శవమై తేలాడు. పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. మృతుడి యొక్క భార్య జానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

## జోగిపేటలో మెగా షాపింగ్ మాల్ లో ప్రారంభించిన మంత్రి దామోదర



**అందోలు, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జోగిపేట లోనూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి షాపింగ్ మాల్ ను సోమవారం ప్రారంభించారు. ఫోక్ డాన్సర్ నటి నాగ దుర్గతో కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. షాపింగ్ మాల్ లో ఏర్పాటు చేసిన గణనాథుడు, దుర్గాభవానిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. జోగిపేట కేంద్రం లో అతిపెద్ద షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. అనంతరం యజమాని అంతయ్య, సింగర్ నాగదుర్గతో పాటు మాల్ లో కలియ తిరిగి షాపింగ్ చేశారు. మాల్ లోని సేల్స్ గర్ల్స్ తో ముచ్చటించారు. జోగిపేట పట్టణ నిరుపేదలకి ఉపాధి కల్పించాలని యజమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉపాధి కల్పిస్తామని యజమానులు భరోసా ఇచ్చారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న శివ మంత్రి దామోదరకు బహూకరించారు. ఈ కార్యక్రమం లో ఫోక్ సింగర్ నాగ దుర్గ, సురేందర్ గౌడ్, పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, మార్క్ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన దుర్గ మాత,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22:**శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో దుర్గామాత మండపం ఏర్పాటుచేసి దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య వేద పండితులు శ్రీ శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో దుర్గామాతను నెలకొల్పారు, సోమవారం రోజు నుంచి దేవి నవరాత్రులు ప్రారంభం కావడంతో అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున దుర్గామాత మాలాధారణ ధరించారు. అనంతరం శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామావళి వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ధూప దీప నైవేద్యం అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా పురహితులు మాట్లాడుతూ అమ్మవారికి 11 రోజులు విశేష అలంకార రూపంలో అమ్మవారు దర్శనం ఇస్తారని అన్నారు.ఒకటవ రోజు సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి,2వ రెండవ రోజు మంగళవారం శ్రీ గాయత్రి దేవి,3వ రోజు బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి,4వ రోజు గురువారం శ్రీ కాత్యాయని దేవి,5వ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి,6వ రోజు శనివారం లలిత త్రిపుర సుందరి దేవి,7వ రోజు ఆదివారం శ్రీ మహా చండీ దేవి,8వ రోజు సోమవారం సరస్వతి దేవి,9వ రోజు మంగళవారం శ్రీ దుర్గా భవాని దేవి,10వ రోజు బుధవారం శ్రీ మహిషాసుర వర్ధిని దేవి,11వరోజుగురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి రూపంలో 11 రోజులు అమ్మవారు విశేషాలు అలంకార రూపంలో దర్శనం ఇస్తారని అన్నారు. దుర్గాదేవి ఆశీస్సులు పొంది అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పురోహితులు శ్రీ శాస్త్రుల రాఘవేంద్ర



శర్మ,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# జోగిపేట- అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి సమీక్ష

-బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి
-బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
-రెవిన్యూ, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేసిన మంత్రి దామోదర



**అందోలు, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):** సోమవారం అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోగిపేట- అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సమీక్ష లో బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలనీ, బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రెవిన్యూ, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. జోగిపేట-అజ్జమర్రి మార్గంలో మంజీరా నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇరువైపులా రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మెదక్ జిల్లాలోని చిలిపిచెడ్, మండలంతో పాటు సంగారెడ్డి జిల్లాలోని అందోల్, హత్నూర మండలాల ప్రజలు జోగిపేటకు రాకపోకలు సాగించడానికి సులువుగా ఉంటుందన్నారు. ఈ మార్గంలో బ్రిడ్జితో పాటు నూతన రోడ్డు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులు, సంగుపేట నుండి జోగిపేట వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో ఆర్ అండ్ బి ఎస్ ఈ వసంత్ నాయక్, ఏ ఈ నర్సింహులు, డి ఈ రవీందర్, ఏ ఈ ఈ శశాంక్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.


## నష్ట పోయిన రైతులను అదుకోవాలి.

.పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్.



**మునిపల్లి సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి:-** ఈరోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి నష్ట పోయిన రైతులను అదుకోవాలని అదనపు కలెక్టర్ మాధురి నీ ఆయన కోరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ.వర్షానికి నష్టపోయిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి అలాగే రైతులకు ఎకరానికి 50000 చెల్లించాలి అలాగే రైతులు పండించిన పంటకు లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే ఒక ఐదు వేలు కూడా రావడం లేదు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి వర్షం పడడం వల్ల రోడ్లు కల్వకుంటలు ఆనకట్టలు పాడైపోయాయి వెంటనే ఇవన్నీ బాగు చేయాలి అని కలెక్టర్ మేడం గారికి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం ఈ కార్యక్రమంలో జగన్ నరేష్ మహేష్ సురేష్ రైతులు పాల్గొన్నారు.

## చెంది గ్రామంలో చండిక మాత ఆలయంలో దేవినవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22:** శివ్వంపేట మండలం చెంది గ్రామంలో 16వ శతాబ్దంలో చంద్ర భాను ఆధ్వర్యంలో స్థాపితమైన చండికామాత ఆలయంలో దుర్గామాత నవరాత్రులు ఘనంగా ప్రారంభం అయినాయని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించారు. మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొంది,అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని చెందిగ్రామస్తులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22:** శివ్వంపేట మండలం పిలుట్ల గ్రామానికి చెందిన దాసరి సంధ్య భర్త దాసరి నర్సింలు తమ గ్రామానికి చెందిన కొత్తపల్లి లచ్చయ్యతో కలిసి నర్సాపూర్ వెళ్లాడు అని,సాయంత్రం నాలుగు గంటలకు లచ్చయ్య భార్య యాదమ్మ,,,, నర్సింలు నర్సాపూర్లో తాగి పడిపోయాడని సమాచారాన్ని ఇవ్వగా, సంధ్య తన అత్త నర్సమ్మ తో కలిసి నర్సాపూర్ వెళ్లి మెదక్ రోడ్డులో గల శ్రీనివాస వైన్స్ పర్మిట్ రూమ్లో స్పృహ లేకుండా పడి ఉన్న నర్సింలు చూసి బోరున విలపించింది,అనంతరం నర్సింహులును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,కానీ నర్సింలు అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు,నర్సింలు మృతి పట్ల అనుమానం ఉన్నట్టు భార్య సంధ్య, బంధువులు ఆరోపించారు,మృతుడికి పోస్టుమార్టం చేసి తమ స్వగ్రామానికి తరలించారు,

# పండగకు ఊరెళ్తున్నారా.. జర భద్రం

: ఎస్సై డి.సుజిత్

దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి...

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...

పరిమిత వేగంలోనే ప్రయాణించండి...

మద్యం సేవించి వాహనం నడపరాదు...

రాత్రి పూట డ్రైవింగ్ ప్రత్యేక శ్రద్ధ వహించండి...

పండగ సమయంలో దొంగతనాలు, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...




**న్యాల్కల్ సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై డి.సుజిత్ ప్రజాజ్యోతి దిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...మండల, మండల పరిధిలోని ప్రజలు దసరా పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలావరకు సొంత గ్రామాలకు కానీ, ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా భావించి దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సుజిత్ సూచించారు. అలాగే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. వాహనాల్లో ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలోనే వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. బంగారం డబ్బులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్ర పరుచుకోవడం క్షేమమని, ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి, ఇరుగు పొరుగు వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తి గత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని, ద్విచక్రవాహనాలు, కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయ్యాలని, రోడ్లపై నిలుపరాదని అన్నారు. ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలి. ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయ్యాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని అన్నారు. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందన్నారు. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు పోలీసులకు సహకరించాలని అన్నారు. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారికి ఫోన్ నెంబర్, ఇతర అధికారుల నెంబర్లు ప్రజలు తమ సెల్ ఫోన్లల్లో ఉంచుకోవాలి. ఎవరైనా కొత్త వ్యక్తులు తమ వీధుల్లో అనుమానాస్పదంగా తిరిగే, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ (లేదా) సంబందిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. దూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా గుర్తించడానికి వీలుగా ఉంటుందని ఎస్సై డి. సుజిత్ తెలిపారు.

# గిర్మాపూర్ కింగ్స్ దాబాపై చర్యలు తీసుకోని పంచాయతీ అధికారులు.

జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి.

అక్రమ వ్యాపారాలపై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామ నేషనల్ హైవే పక్కన ఉన్న ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న కింగ్స్ 3 దాబా పై తూతూ మంత్రంగా సిజ్ చేసామనే పేరుతో జిల్లా, మండల,గ్రామ పంచాయతీ అధికారులు అనుమతుల్లేకుండా వ్యాపారం చేస్తున్న దాబాపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం వెనక ఏమంతర్యం ఉందో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన వ్యాపారాలు చేసిన వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గిర్మాపూర్ లో అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న చూసి చూడనట్టు ఉంటున్న గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారి, జిల్లా పంచాయతీ అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి అనుమతులు లేకుండా దాబా వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో వచ్చే సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# పిడుగు పడి ఆవు మృతి

**చిన్నకోడూరు సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):** పిడుగు పడి ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధి గంగాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిరెల్లి ఐలయ్య వ్యవసాయ భూమిలో పిడుగు పడటంతో బాధిత కుటుంబానికి అండగా ఉన్న రూ.90 వేల ఆవు మృతి చేయాలని గ్రామస్తులు కోరారు.



## మండపంలో కొలువుదిరిన దుర్గా మాతా

బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారి దర్శనం



**కొల్చారం (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 22:** శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొలి రోజు సోమవారం నాడు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన కొల్చారంలోని శివాలయ ప్రాంగణంలో దుర్గామాతను ప్రతిష్టించిన అనంతరం గ్రామ పురోహితులు కొళాచల శ్రీనివాస్ శర్మ వేద మంత్రముల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి నామస్మరణంతో ప్రాంగణమంతా మారు మ్రోగింది.శ్రీ దేవీ నవరాత్రుల కమిటీ.అధ్యక్షులు.. జి. రాజిరెడ్డి కోశాధికారి.. జె.సంగమేశ్వర్ ప్ర. కార్యదర్శి. రఘు ఉపాధ్యక్షులు.. చౌరిగారి రాములు, పాండ్రే వెంకటేశం, అశోక్ గౌడ్. సహా కార్యదర్శి చెన్నయ్య, ఆంజనేయులు, చౌరిగారి సంతు, రాజేందర్ గౌడ్. సలహా దారులు.పట్లోరి నర్సిములు, నాగేందర్, ఆనంద్, మనోహర్, నాగరాజు, ప్రశాంత్, వడ్ల ప్రభాకర్, సంజీవ్, శివకుమార్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కిరణగౌడ్, భాస్కర్, తమ్మలి సంతు తదితరులు ఉన్నారు.

## యాక్సిడెంట్ చేసిన నిందితుడికి నెల రోజుల జైలు శిక్షతో పాటు రూ.3,500/- జరిమానా.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** యాక్సిడెంట్ చేసి ప్రాణాలు తీసిన నిందితుడికి ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ లతీఫ్ ఉర్ రహ్మాన్ వాదనలు వినిపించిన అనంతరం సోమవారం 22.09.2025 రోజు సంగారెడ్డి న్యాయమూర్తి టి. దుర్గారాణి, ప్రత్యేక మొబైల్ కోర్టు సంగారెడ్డి నిందితుడు అయిన తెనుగు మల్లేశం తండ్రి విట్టలయ్య, గ్రామం గుంతపల్లి, మండలం కొండాపూర్ కు కి నెలల జైలు శిక్షతో పాటు రూ.3,500/- జరిమానా కోర్టు లో విధించారు.ఈ కేసులో అప్పటి విచారణ అధికారి సి.హెచ్ రాజశేఖర్, ఎస్.ఐ నిందితుడికి శిక్ష పడడానికి ఎస్సై కే. సోమేశ్వరి, సీఐ ఎన్. సుమన్ కుమార్ కొండాపూర్ పోలీస్ సిబ్బంది, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ లతీఫ్ ఉర్ రహ్మాన్, కొండాపూర్ పోలీస్ స్టేషన్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ బస్వరాజ్ అతివేగంగా, అజాగ్రత్తతో ఆటో నడిపి రోడ్డు ప్రమాదానికి కారణమైన నిందితుడికి శిక్ష పడేటట్లుగా కృషి చేసినారు.

# దసరాకి మీరు ఊరెళ్తున్నారా.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి

**చోరీల నివారణకు పోలీసు అధికారుల సూచనలు**

**తూప్రాన్ సిఐ రంగాకృష్ణ**



**తూప్రాన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22** దసరా పండగను సొంత ఊళ్లో జరుపుకోవడానికి ప్రజా జ్యోతివెళ్తున్నారా అయితే, తిరిగి వచ్చే వరకు మీ ఇంటిని జాగ్రత్తగా పెట్టుకోవాలని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పండక్కి ఊరెళ్లే వాళుజాగ్రత్తగా తమ ఇళ్లకు తాళాలు వేసుకోవాలని,లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు.ఇళ్లల్లో విలువైన వస్తువులను ఉంచవద్దని,ఇంట్లో ఉండే విలువైన వస్తువులు, ముఖ్యంగా బీరువాల్లో బంగారు అభరణాలు, నగదును పెట్టొద్దని సూచించారు. నగలు, నగదును తెలిసిన వారి వద్ద గానీ, బ్యాంక్ లాకర్లలో గానీ దాచుకోవాలని సూచిస్తున్నారు. అలాగే, ఇంటిని పరిశీలిస్తుండాలని పక్కింటి వారికి చెప్పాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఊరు వెళ్ళే ముందు స్థానికులకు, నమ్మకస్తులకు, మరియు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. కాలనీలలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారు తమ ఫోన్ నంబర్లు, చిరునామా వివరాలు సమీప పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలన్నారు. తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటులో ప్రజలు సహకరించాలన్నారు.ప్రతి ఒక్కరు భద్రతా నియమాలు పాటించి, అప్రమత్తంగా ఉండి, సురక్షితంగా, ఆనందంగా పండగను జరుపుకోవాలని వారు సూచించారు.

# పోలీస్ స్టేషన్ లో ఎలాంటి పెండింగ్ కేసులు లేకుండా చూడాలి.









**వార్షిక తనిఖీలలో భాగంగా కొండాపూర్ సర్కిల్ కార్యాలయం తనిఖీ.**

**సర్కిల్ కార్యాలయాన్ని ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, పరిశీలన..**

**జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం కొండాపూర్ వలయాధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పి శ్రీ పరితోష్ పంకజ్ కొండాపూర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డు లను తనఖీ చేస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్ లో నమోదు చేయాలని అన్నారు. గ్రేవ్ కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, మర్డర్, డౌరీ డెత్ కేసులలో ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరాన్ని బట్టి టెక్నికాల్ సపోర్ట్ తీసుకోవాలని అన్నారు. సర్కిల్ పరిదిలో గల పోలీసు స్టేషన్ లను తరుచూ విజిటింగ్ చేస్తూ.. ఆయా కేసులలో ఎస్.హెచ్.ఓ లకు తగు సలహాలు సూచనలు చేయాలని సూచించారు. సర్కిల్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. ముఖ్యంగా ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు



జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. సర్కిల్ పరిదిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, లాంగ్ పెండింగ్ కేసులను, ఎన్.బి.డబ్ల్యూ లను ఎక్జిక్యూట్ చేయాలని సూచించడం జరిగింది. సర్కిల్ కార్యాలయ, రికార్డుల మెయింటనెన్స్ ఇన్వెస్టిగేషన్ తీరు బాగుందని, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీ లలో ఎస్పి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సిసి విజయ్ పవార్ లు ఉన్నారు.

## ఖేడ్ లో దసరా సాంస్కృతిక శిక్షణ శిబిరం ప్రారంభం




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో సోమవారం నాడు దసరా సాంస్కృతిక శిక్షణ శిబిరం ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కుమార్తె అయిన కుమారి శివాణి షెట్కార్ ఆద్వర్యంలో ఘనంగా ప్రారంభం చేశారు. సెప్టెంబర్ 22 నుండి సెప్టెంబర్ 27 వరకు నిర్వహిస్తారు. ఎల్.ఎల్.ఎల్ అనగా లాంగ్వేజ్, లాజిక్, లైఫ్ స్కిల్స్ పైన శిక్షణ ఇస్తారు.150 మంది బాల - బాలికలకు డివిజనల్ స్థాయి శిక్షణ అందిస్తున్నారు. సంస్కారం, జాతీయ భావం, చదువు పట్ల నమ్మకం, ఆట, పాట వంటి అంశాలపై శిక్షణ ఉంటుంది. ఇట్టి కార్యక్రమాన్ని సిర్గాపూర్ ఎంఈవో నాగారం శ్రీనివాస్, నాగల్ గిద్ద మన్మధ కిషోర్, మనూర్ ఎంఈవో రాజశేఖర్ షెట్కార్ లు సరస్వతి మాతకు పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షకులుగా అనుముల గోపాల్, రాథోడ్ ప్రవీణ్ కుమార్, అక్షర వనం కల్వకుర్తి నుండి అజయ్, జంగయ్య, రవికాంత్, వెంకట్ చారి, నందినిలు పాల్గొంటున్నారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు, పిల్లలు ఆనందంగా పాల్గొంటున్నారు. పాల్గొన్నవారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి రుచికరమైన బోజనం ఏంజెస్తారు. ఈ కార్యక్రమంకు అయ్యే ఖర్చులు మొత్తం తానే స్వయంగా భరిస్తూ శివానీ షెట్కార్ కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియగా వ్యవహరిస్తున్నారు.

## కన్సాన్ పల్లిలో ఘనంగా మొదలైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**-మొదటిరోజు స్వర్ణ కవచాలంకృత దుర్గా దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**-పట్టు వస్త్రాలు సమర్పించిన మాణిక్యం-స్వాతి దంపతులు**





**అందోలు, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):** అందోలు మండలంలోని కన్సాన్ పల్లి లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చింది. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో సోమవారం ఉదయం ఉత్సవ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ పురోహితులు ఆనంద్ శర్మ చేపట్టారు. ప్రతిష్ట సందర్భంగా దేవునూరి మాణిక్యం స్వాతి దంపతులు పూజలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దంపతులచే గణపతి పూజ, పుణ్యావచనము, నవగ్రహ మంటపారాధన నిర్వహించారు. దుర్గామాత ఆలయంలోని మూల విగ్రహానికి పంచామృతాలచే అభిషేకం జరిపించారు. అనంతరం మాణిక్యం దంపతులు అందించిన పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించారు. పూజానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్పడగ క్షేత్రంలో వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

పూజల్లో పాల్గొన్న కేసీఆర్ సతీమణి

**కొండపాక సెప్టెంబరు 22ట ప్రజా జ్యోతిఊ** కొండపాక మండలం మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు క్షేత్ర నిర్వాహకులు దేవి ఉపాసకులు డాక్టర్ చెప్పెల హరినాధ శర్మ నేతృత్వంలో శాస్త్రోక్తంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. కలశ స్థాపనతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఉత్సవాల సందర్భంగా శతుష్షష్టి ఉపచార పూజ, మంగళ హారతి, నవావరణ హవనము గోపూజ జరిగాయి. రజత కవచ అలంకరణలో విజయదుర్గమాత భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. విజయ దుర్గామాత దీక్ష తీసుకునే వారు కంకణ ధారణతో అమ్మవారి మాలను ధరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రవీందర్, సతీష్, సత్యం, మల్లికార్జున్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కెసిఆర్ సతీమణి ప్రత్యేక పూజలు ఉత్సవాల్లో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ సతీమణి శోభ మర్పడగ క్షేత్రాన్ని సందర్శించి విజయదుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్లికార్జున స్వామికి అభిషేకము నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర నిర్వాహకులు హరినాథ్ శర్మ ఆలయ మర్యాదలతో సత్కరించారు.



# ప్రభుత్వ హాస్పిటల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలి

- కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు అమలు చేయాలి
- ఆసుపత్రి సూపర్డెంట్ హేమరాజ్ సింగుకు వినతిపత్రం అందజేత
- సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్

**దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి )** దుబ్బాకలోని ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్లో పనిచేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్ స్వీపర్, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో దుబ్బాక 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి హాస్పిటల్ సూపరింటెండెంట్ హెమ్ రాజ్ సింగ్ సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని దుబ్బాక 100 పడకల హాస్పిటల్లో అవుట్సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్, శానిటేషన్ స్వీపర్లు ,సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారనీ అనేక సంవత్సరాలుగా వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం రూ, 15600 వీరికి ఇవ్వాలి.కానీ రూ,11000 మాత్రమే చెల్లిస్తూ కాంట్రాక్టర్ మోసం చేస్తున్నారనీ తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ వాటాలు పోను మిగిలిన వేతనం నెలకు 13,611 రూపాయలు చెల్లించడం లేదన్నారు. కాంట్రాక్టర్ వెంటనే పూర్తి వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కనీస వేతనం నెలకు రూపాయలు 26000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనిఫామ్, షూ బెల్ట్ తదితర వాటిని ప్రభుత్వమే రెగ్యులర్ గా సప్లై చేయాలనీ, చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్ మెంట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 రోజుల క్యాజువల్ సెలవులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ కోరారు లేని ఎడల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ , నాయకులు ఎండి సాజిద్ , హాస్పిటల్ కార్మికులు ఇందిరా ,లావణ్య,నవీన్, మైపాల్ , భూదవ్వ,మహేశ్వరి ,మల్లవ్వ, లక్ష్మి ,కమల,ధనలక్ష్మి ,శిరీష, గంగవ్వ, సువర్ణ, హారికా, సౌందర్య,బాల్ రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ మహంకాళి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**గజ్వేల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** గజ్వేల్ పట్టణంలోని మహంకాళి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మొదటి రోజు 108 చీరలతో కుమారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ చైర్మన్ కాల్వ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ ప్రధాన అర్చకులు చాడ నంద బాలశర్మ తో పాటు చంద్రశేఖర శర్మ ల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, చతుర్ షష్టి ఉపచార పూజలు, సామూహిక కుంకుమార్చన లు, చండీ హవనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం 400 కిలోల కుంకుమతో అమ్మవారికి విశేష కుంకుమార్చన నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు చాడ నంద బాలశర్మ తెలిపారు.



## ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనం

నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం

శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న




**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 22** వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న, వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారులతో కలిసి ఉమ్మడి మండలాలలో పర్యటించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ,ప్రతీ గ్రామానికి క్వాలిటీ సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించామని, తద్వారా గ్రామానికి అంతటా నాణ్యమైన విత్తనాలు అందిస్తామని అన్నారు. యూనివర్సిటీ ద్వారా విత్తనాలు అందించి సాగుచేస్తున్న ఏం టి యు 1010 రకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ ఝాన్సీ రజిత, రైతులు కృష్ణయ్య, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి బలవన్మరణం



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) అప్పుల బాధతో యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన తుజ్జాల్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని తుజాల్పూర్ గ్రామానికి చెందిన గాలి శివప్రసాద్ (22) అరువుకు డీజే సౌండ్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కాగా రెండు సంవత్సరాల క్రితం డీజే సౌండ్ కొరకు తెలిసిన వారి వద్ద 3,15,000 అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించే మార్గం కనబడక తనలో తానే మనస్థాపానికి గురై ఆదివారం తన పౌల్ట్రీ ఫామ్'లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## క్లాస్మేట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కొండపాక, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన దుద్దెడ గ్రామానికి చెందిన సలేంద్రి జగన్ యాదవ్ కుటుంబానికి, కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. 1992 93 విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుద్దెడలో పదవ తరగతి చదివిన సహ విద్యార్థుల ఆధ్వర్యంలో జగన్ యాదవ్ అకాల మరణంపై సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, మిత్రుని పిల్లలకు అండగా నిలిచారు. జగన్‌కు ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు ఒక్కొక్కరికి ?25,000 చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్లు చేసి అందజేశారు. కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ భవిష్యత్తులో ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు.

# గ్రామాలలో ప్రత్యేక అధికారుల జాడ లేదు

.......చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు
బతుకమ్మ దసరా పండుగ ఏర్పాట్లకు నిధులు ఇవ్వని ప్రభుత్వం
గ్రామ పంచాయతీలలో కుంటుపడిన పారిశుద్ధ్య సమస్యలు




**తొగుట సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలలో తిరగడం లేదని చందాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లలేక గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తుందని, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇప్పటికీ ఏ ఏ గ్రామానికి ఎవరు ప్రత్యేక అధికారి అని ఆ గ్రామాల ప్రజలకు తెలియదని ఆరోపించారు. తొగుట మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో బతుకమ్మ దసరా పండుగలకు ప్రభుత్వం ఎలాంటి నిధులు చెల్లించలేదని, గత సంవత్సరం తొగుట మండలంలో బతుకమ్మ, దసరా పండుగలకు మండలంలోని తాజా మాజీ సర్పంచులు ఖర్చు చేసి అంగరంగ వైభవంగా బతుకమ్మ దసరా పండుగలు జరపడం జరిగిందని వాటి బిల్లులు కూడా ఇప్పటివరకు కూడా చెల్లించలేదన్నారు. గత సంవత్సరం పెట్టిన ఖర్చులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ ఖర్చు చేసి ఇబ్బందులకు గురయ్యారని, ప్రభుత్వం కార్యదర్శులకు కూడా పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలన్నారు. గత నాలుగు నెలలుగా గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా జీతాలు చెల్లించలేదని బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా పెండింగ్ ఉన్న నాలుగు నెల జీతాలను వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి చెల్లించాలన్నారు. ప్రత్యేక అధికారుల పరిపాలన అంటూ కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్య సమస్యను గాలికి వదిలేసి, ఆరు గ్యారెంటీ ల విషయంలో ప్రజలను మభ్యపెట్టారని, సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పరిపాలన అంటూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉండటం వల్ల గ్రామ పంచాయతీలలో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోయి బ్లీచింగ్, మురుగునీరు విద్యుత్ దీపాల సమస్యలతో గ్రామ పంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దోమల బెడద ఎక్కువ ఉండడంవల్ల ప్రజల అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. ప్రజా పాలన అని మార్పుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ చోద్యం చూస్తూ ఉందని, ఇదే వైఖరి కొనసాగితే ప్రజాక్షేత్రంలో ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారిశెట్టి మల్లేశం, జనగామ రమేష్ గౌడ్, పడాల మల్లేశం, బొడ్డు శ్రీనివాసులు ఉన్నారు.

# నవరాత్రోత్సవాల్లో...జగన్మాతను అర్చిస్తే ఆధ్యాత్మిక జ్ఞానం సిద్ధిస్తుంది

క్షేత్రంలో... ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద స్వామిజీ

వైభవంగా... శ్రీ విద్యాధరి క్షేత్ర నవరావత్రోత్సవాలకు శ్రీకారం



నవరాత్ర మహోత్సవ పర్వదినాల్లో జగన్మాత ప్రతిరూపాలైన శ్రీ సరస్వతి, శ్రీ దుర్గాదేవి, శ్రీ లక్ష్మీదేవిలను భక్తి శ్రద్ధలతో అర్చిస్తే ఆధ్యాత్మిక జ్ఞానం సిద్ధిస్తుందని శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు. ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో నవరాత్ర మహోత్సవ అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొన్న స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించగా, స్వామీజీ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీస్సులు అందజేశారు. క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి ఆధ్యాత్మిక ప్రయాణంలో గొప్ప గొప్ప పనులకు శ్రీకారం చుట్టగా, ప్రస్తుతం ఆ పరిమళాలు ప్రతి ఒక్కరిలో దైవచింతన పెంపొందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా నవరాత్ర మహోత్సవ



పర్వదినాలు ఆధ్యాత్మిక సాధకులకే కాకుండా లౌకిక జీవితాన్ని గడిపే ప్రతి ఒక్కరికి చక్కటి సందేశం ఇస్తుందని అన్నారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించమని శ్రీ సరస్వతి మాత, శాంతి, శ్రేయస్సు కోసం శ్రీ లక్ష్మీ దేవిని ప్రార్థించాలని, అడ్డంకులు తొలగడానికి శ్రీ దుర్గామాతను సేవించాలని ఆకాంక్షించారు. శుభప్రదమైన ఈ పర్వదినాల్లో పుణ్య స్థలాలు దర్శించి దేవి దేవతలను అర్చించాలని, తద్వారా ఆధ్యాత్మిక భావన, మానసిక ప్రశాంతత దక్కుతుందని స్పష్టం చేశారు. కాగా మొదటగా క్షేత్రంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆస్థాన వేద పండితులు బాల ఉమామహేశ్వర శర్మ పరివార అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, శ్రీ గణపతి పూజ, కలశ స్థాపన, అంకురార్పణ, చండీ హెూమం, ప్రత్యేక పూజలు తదితర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన




**గజ్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి గ్రామస్తులతో పాటు పలు గ్రామాల ప్రజలు, రోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్య శిబిరంలో ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యుడు రాజశేఖర్ మాట్లాడుతూ వైద్య శాఖ ఆదేశాల మేరకు తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య శిబిరంలో పిల్లలకు, మహిళలకు, చర్మ వ్యాధిగ్రస్తులకు, కంటికి సంబంధించిన పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు, పళ్ల, మానసిక సంబంధిత వైద్య పరీక్షలతో పాటు జనరల్ వైద్య పరీక్షలు చేశామని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వివరించారు. వైద్య శిబిరానికి సుమారు 300 మందిపైగా హాజరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు హిమాబిందు, మహేష్, శ్వేతారెడ్డి, రాకేష్, కళ్యాణ్, హరిక, సంధ్య, తిరుపతిరెడ్డి, స్టాలిన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం .

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు.



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 22 :** ప్రజా జ్యోతి మండల కేంద్రంలో శనివారం సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు కలిపి రూ.2,98,500 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రజలకు అవసరమైన సమయంలో అండగ నిలబడటం సీఎం సహాయ నిధి ప్రధాన లక్ష్యమని పేద కుటుంబాలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల పరిష్కారంలో ఈ నిధి విశేషంగా ఉపయోగపడుతోందన్నారు.ప్రతి అర్హుడికి ప్రభుత్వం అండగా ఉంటుందని లబ్ధిదారులు అందుకున్న చెక్కులను సద్వినియోగం చేసుకొని అవసరమైన చోట ఖర్చు చేయాలని సూచించారు.చెక్కులు స్వీకరించిన లబ్ధిదారులు కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి ,ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు బండారు లాలు,మండల జనరల్ సెక్రెటరీ జనగామ మల్లారెడ్డి, ప్రవీణ్, గణేష్ పంచం, తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని విమర్శించే స్థాయి, అర్హత మీకు లేదు..

పదేండ్లు బిఆర్ఎస్ అధికారం ఉన్న ప్రజ్ఞాపూర్ ఊర
చెరువు సమస్యకు పరిష్కారం చూపలేకపోయారు..
పార్లమెంట్ ఎన్నికల్లో గజ్వేల్ మున్సిపల్ లో
బిజెపికి మెజార్టీ వచ్చింది..
చెరువు నీటి అలుగుకు అడ్డుకట్ట
వేసింది మీరు కాదా..?
ఏ అర్హతతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంల
లో మీడియా సమావేశం నిర్వహించావ్..?
మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ ను విమర్శిస్తే
సహించేది లేదు!



**గజ్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** అది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువల సమస్యను పరిష్కారం చూపలేకపోయారు అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి యాదవ్,మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, బిజెపి యువ నాయకులు గాడిపల్లి అనూప్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ స్వగృహంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, బీజేపీ నాయకులు గాడిపల్లి అనూప్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రజలకోసం నిత్యం శ్రమిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న నాయకుడు అని, ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నిండి నీరు రోడ్డు వినతిపత్రం ఇచ్చి వారం రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు వెంటనే సమస్య పరిష్కారం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తే గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు మీరు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. బిజెపి పై, బిజెపి నేత భాస్కర్ పై అవాకులు చవాకులు మాట్లాడిన వంటేరు విజయవర్ధన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, హెచ్చరించారు. ఇకపై బీజేపీ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. ఏ అర్హతతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రెస్ మీట్ పెట్టారని, బిఆర్ఎస్ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఊర చెరువు నీరు రోడ్డు మీదికి రావడం మీ వెంచర్ వల్లే అని ఇటీవల మీ వెంచర్ కు వెళ్ళే రోడ్డు జెసిబి తో తవ్వించింది నిజం కాదా అని అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసంలాన్నీ బయటకు తీస్తామని ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు టెలికం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ రామచంద్ర చారి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మదుగురి నరసింహ ముదిరాజ్, కొలుపుల నరేందర్, ఏల్ల మధు, గాడిపల్లి బలరాం,నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబం

తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాధాకిషన్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగిన వైద్య శిబిరం
179 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించిన
వైద్యులు.







**తొగుట సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబం ఏర్పడుతుందని తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాధాకిషన్ తెలిపారు. ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం లో భాగంగా సోమవారం తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 179 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని, వారందరికీ ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబం అన్న నినాదంతో ప్రారంభించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చేపడుతుందని, మారిన జీవనశైలి, వాతావరణం కారణంగా కొంతమంది మహిళలు పలు వ్యాధులు భారిన పడుతున్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, క్యాన్సర్ లాంటి వ్యాధులు. అందువల్ల వారికి వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ అయితే వెంటనే తగిన చికిత్స, మందులు అందిస్తారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి వాటికి చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మహిళలు వారి కుటుంబ సభ్యుల బాగోగులు చూసుకుంటున్నారు కానీ వారి వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటి మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని, కుటుంబంలో మహిళా ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, ప్రభుత్వం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేకంగా డాక్టర్లను అందుబాటులో ఉంచి హెల్త్ చెకప్ లు చేయిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి స్పెషలిస్ట్ వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ



**దౌల్తాబాద్,సెప్టెంబర్ 22:** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా మండలంలోని తిర్మలాపూర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గిరిజ మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. ప్రతీ రోజు భోజనంలో ఒక పూట చిరుధాన్యాలతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అభాకార్డు, అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి ఆమె వివరించారు.

## బతుకమ్మ సంబరాలు...అటుకుల బతుకమ్మ

– ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**చేర్యాల, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత పెట్రోల్ పంపు వద్ద దేవి వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు రెండో రోజు కూడా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పువ్వులను దైవంగా భావించి పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో రోజు బతుకమ్మను అటుకుల బతుకమ్మ అంటారని తెలిపారు. రెండో రోజు రంగు రంగుల పూలతో బతుకమ్మను తయారుచేసుకొని గౌరమ్మను తయారు చేసుకుంటారు. ఆ రోజు అమ్మవారికి అటుకులను నైవేద్యంగా సమర్పిస్తారు. తొమ్మిది రోజుల పాటు సాగే బతుకమ్మలో ప్రతి రోజు ప్రత్యేకతతో కూడిన వేడుకలు జరుగుతాయి. ఆడపడుచులంతా సమూహంగా చేరి ఆడిపాడే ఈ పండుగలో ప్రత్యేక ఫలహారాలను ప్రతిరోజూ నైవేద్యంగా సమర్పించడం ఎప్పటినుంచో కొనసాగుతున్న ఆనవాయితీగా నిలిచింది. భాద్రప్రద అమావాస్య, అనగా మహాలయ అమావాస్య నుండి ప్రారంభమయ్యే ఈ వేడుకలను చిన్నా,పెద్ద తేడా లేకుండా స్త్రీలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో అలంకరించి ఒకె చోట సమూహంగా చేరి జానపద గీతాలతో ఆడిపాడుతూ జరుపుకున్నారు. నవరాత్రుల్లో అటుకుల బతుకమ్మ రోజే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని సంఘం నిర్వాహకులు తెలిపారు.

# జిపికి నిధులు లేవు,జిపి కార్మికులకు జీతాలు లేవు

పండుగ పూట సఫాయి కార్మికులు పస్తులేనా

వెంటనే పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలు విడుదల చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు



**గజ్వేల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారం రోజుల్లో బతుకమ్మ దసరా పండుగ ఉంది గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుంటే పండుగ ఏర్పాట్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. బతుకమ్మలు ఆడుతున్న సందర్భంలో చెరువుల వద్ద లైట్లు బతుకమ్మ వేసే ఏర్పాట్లకు సంబంధించిన డబ్బులు ఎవరు ఇస్తారన్నారు. తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవ పండుగ అయిన బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఏర్పాటు చేయాల్సింది పోయి ఇప్పటివరకు గ్రామపంచాయతీలో ఒక రూపాయి కూడా పంపలేదన్నారు.ఆదివారం నుండి గ్రామాల్లో బతుకమ్మ పండుగ ప్రారంభమయ్యాయి, కానీ చెరువుల దగ్గర కనీస ఏర్పాట్లు కూడా నిధులు లేక ఎక్కడ చేయలేకపోయారు. వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా వారికి నూతన దుస్తులు లేవు జీతాలు లేవు పండుగన గ్రామ పంచాయతీ కార్మికులు పస్తులు ఉండవలసిందేనా ఎలా జరుపుకుంటారు, ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి గ్రామ పంచాయతీల కనీస అవసరాలు తీర్చకుండా డబ్బులు కేటాయించకుండా ముద్దు గ్రామపంచాయతీలకు బతుకమ్మ ఏర్పాట్లకు నిధులు కేటాయించాలి అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తున్నామని అన్నారు.లేని పక్షంలో జిపి కార్మికులకు అండగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శిని నియమించండి .



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 22: ప్రజా జ్యోతి** మండలంలోని మాచిన్ పల్లి గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని పూర్తిస్థాయిలో కార్యాలయంలో నియమించాలని గ్రామస్థులు జిల్లా పంచాయతీ అధికారిని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడం వల్ల పలు సమస్యలు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి వల్ల పంచాయతీ పనులు సక్రమంగా సాగడంలేదని గ్రామస్థులు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామస్తులకు అవసరమైన ధ్రువపత్రాల జారీ వంటి ముఖ్యమైన పనుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం, గ్రామ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగేందుకు తక్షణమే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుద్దేడ స్వామి, భూషణం, నాగరాజు, నరసింహాచారి, నర్సయ్య, రాములు, రాంచంద్ర, సత్తయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, మల్లయ్య తదితరులున్నారు.

# పోషణ మాసం ఆరోగ్య రక్షణే లక్ష్యం

....ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 22, ( ప్రజా జ్యోతి ) :** పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందని, ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని చిన్నారులు, గర్భిణులు, అందజేస్తున్నామన్నారు. అయినప్పటికీ కొన్ని కుటుంబాలు వీటిని అందిపుచ్చుకోవడం లేదు. కొందరు తల్లిదండ్రులు కుటుంబ ఆర్థిక పరిస్థితులు కారణంగా తమ పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్నారు. రోజువారీ కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో భాగంగా పోషకాహారం అందించనున్నారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి ఆటలు , పాటలు, కథలు, సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం కార్యక్రమాలు చిన్నారులతో చేయించి తల్లిదండ్రులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పున్నమ్మ, గౌసియా తో పాటు పిల్లలు , గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎంపీ రఘునందన్ రావు ఇంట్లో అమ్మవారిని నెలకొల్పిన బిజెపి శ్రేణులు

తొలిరోజు ఘనంగా ప్రారంభమైన అమ్మవారిని ఉత్సవాలు



**దుబ్బాక సెప్టెంబర్ ,22 (ప్రజా జ్యోతి)** దుబ్బాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం రోజున దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మొదటి రోజున అమ్మవారి నెలకొల్పి యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా కొన్ని మండపాల వద్ద యూత్ సభ్యులు తొమ్మిది రోజులపాటు దీక్షను స్వీకరించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. – మెదక్ ఎంపీ రఘునందన్ ఇంట్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు దుబ్బాక పట్టణంలోని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్వగృహంలో సోమవారం రోజున శరన్నవరాత్రి ఉత్సవాలు క్షేత్ర నిర్వాహకులు రాచమల్లు సంతోష్ గౌడ్ నేతృత్వంలో శాస్త్రోక్తంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటగా కలశ స్థాపనతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఉత్సవాల సందర్భంగా శతషష్టి, ఉపచార పూజ , మంగళహారతి , నవావరణ హోవనము తో పూజలు ప్రారంభించినట్లు వారు తెలిపారు. విజయ దుర్గ మాత దీక్ష తీసుకునేవారు కంకణ ధరలతో అమ్మవారి మాలలను రాచమల్లు సంతోష్ గౌడ్ , గాజుల భాస్కర్ ధరించారు. అనంతరం దుబ్బాక బిజెపి నాయకులు పూజలో పాల్గొని తీర్థప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి , ఎస్ ఎన్ చారి, కిష్టమ్మ గారి రమేష్ రెడ్డి, ఆకుల నరేష్ , సుంకోజ్ ప్రవీణ్ కుమార్ , ఎన్ వై గిరి, పెద్ది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

.... మిరుదొడ్డి ఎస్ ఐ సమత



**మిడిదొడ్డి, సెప్టెంబర్ 22, ( ప్రజా జ్యోతి ) :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మిరుదొడ్డి ఎస్ ఐ సమత సూచించారు. సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ దుర్గామాత ప్రతిష్టకు సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలన్నారు. వర్షాల ప్రభావంతో మండపాల్లో కమిటీ సభ్యులు విద్యుత్ పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలన్నారు.

# సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యపై ఇంటర్న్ షిప్
- లహరి కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ




**దుబ్బాక, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు సెలవుల్లో లభించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా శిక్షణలో మరింతగా రాణించగలుగుతారని మిరుదొడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అర్చన ప్రియదర్శిని, ఒకేషనల్ ట్రైనర్ ప్రభాకర్ అన్నారు. దసరా సెలవులలో భాగంగా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని లహరి కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో మిరుదొడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య పై పది రోజులపాటు నిర్వహించనున్న ఇంటర్న్షిప్ షిప్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా లహరి కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యంతర శిక్షణ అందించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

# టెంపుల్ నుండి దుర్గామాత మండపం వరకు అమ్మవారి ఊరేగింపు

......తొమ్మిది రోజులపాటు ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**మిరుదొడ్డి , సెప్టెంబర్ 22, ( ప్రజా జ్యోతి ) :** అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో ఎల్లమ్మ టెంపుల్ నుండి దుర్గామాత మండపం వరకు సోమవారం అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు . తొమ్మిది రోజులపాటు ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు . మూడో వార్షికోత్సవం లో భాగంగా దుర్గామాత కమిటీ సభ్యులు, ఐదో వార్షికోత్సవంలో శివసేన యూత్ ,17 వ వార్షికోత్సవములో శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేద పండితులు మనోహర్ శర్మ నేతృత్వంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు కొనసాగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మొదటి రోజున బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అంతేకాకుండా మండపాల వద్ద యూత్ సభ్యులు తొమ్మిది రోజులపాటు దీక్షను కొనసాగించనున్నారు. అనంతరం భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నేటి నుండి మండపాల వద్ద తొమ్మిది రోజులపాటు భజన కార్యక్రమాలు తోపాటు వివిధ రకాల ఒగ్గు కథలను నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు .

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

-జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి



**బెజ్జంకి సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతిబింబమే బతుకమ్మ పండుగ అని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు ఆయన, మండలంలోని గుండారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పూలవనం పాటపై నృత్యం చేసి వీడియో అందించినందుకు అభినందనలు తెలిపారు. పూలవనం గేయ రచయిత ఉంద్రాళ్ళ రాజేశం మరిన్ని మంచి రచనలు చేసి, సమాజానికి అందించాలన్నారు. అనంతరం "తెలంగాణ పూలవనం" వీడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతో పాటుగా అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండాలని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహతీలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంద్రాళ్ళ తిరుపతి, ఉపాధ్యాయులు జె.శ్రీనివాస్, బైరి అనీల్ కుమార్, ఎ.ఐలయ్య, కవులు ఆదిమూలం చిరంజీవి, బండారి శ్రీనివాస్, వరుకోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 22 :ప్రజా జ్యోతి** మండల వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి . సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మొదటి రోజున బాలా త్రిపుర సుందరి అలంకరణలో ప్రజలకు దర్శనమిచ్చారు అంతేకాకుండా కొన్ని మండపాల వద్ద యూత్ సభ్యులు తొమ్మిది రోజులపాటు దీక్షను ప్రారంభించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో ఘనంగా అమ్మవారికి అభిషేకాన్ని నిర్వహించి పూజలు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నేటి నుండి మండపాల వద్ద తొమ్మిది రోజులపాటు భజన కార్యక్రమాలు తోపాటు వివిధ రకాల ఒగ్గు కథలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నరేష్



**మిరుదొడ్డి, సెప్టెంబర్22, ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని పెద్ద చెప్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నక్క శంకర్ కుటుంబాన్ని సోమవారం గ్రామానికి చెందిన కంఠం నరేష్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యంతో పాటు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి యువత ముందుండాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, శివ, రాజేందర్, బిక్షపతి, రాజనర్సు, మల్లేశం, కిష్టయ్య,శ్రీను, నాగరాజు తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదం



**సిద్దిపేట,సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహద పడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్తో కలిసి ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అర్జిదారుల సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్లు మరియు ఇతర అంశాలపై మొత్తం 174 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి ఫిర్యాదు చేసే పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య విద్యా రక్షణే పోషణ మాసంలక్ష్యం

## సీ డి పి ఓ ఎల్.సరిత

గజ్వేల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి జీవితం లో బాల్యదశ చాలా ముఖ్యం అని సీ డి పి ఓ ఎల్.సరిత అన్నారు. ఆరోగ్య విద్యా రక్షణే పోషణ మాసంలక్ష్యం అని తెలిపారు. సోమవారం పిడిచెడ్ లో పోషణ మాసం లో భాగంగా సెంటర్ లో ఈ సీ సి ఈ డే నిర్వహించి అంగన్వాడీ పిల్లలకి బొమ్మలు, ఆట, పాట ల తో కూడా బోధన తో పిల్లలు పెద్దల పట్ల గౌరవం తోటి స్నేహితుల స్నేహపూర్వకం, రంగులు ,కథ,పాటలు పై తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు ...జీవితం లో బాల్యదశ చాలా ముఖ్యం అని సీ డి పి ఓ ఎల్.సరిత అన్నారు..ఐసిడిఎస్ సూపర్వైజర్ భవానీ మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మండల పరిధిలోని పిడిచెడ్ గ్రామంలో రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి డి పి ఓ సరిత మాట్లాడుతూ గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందని ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు కిశోర బాలికలు, పిల్లలు బరువు, ఎత్తు చూసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నామన్నారు. అయినప్పటికీ కొన్ని కుటుంబాలు వీటిని అందిపుచ్చుకోవడం లేదు.





కొందరు తల్లిదండ్రులు కుటుంబ ఆర్థిక పరిస్థితుల పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్నారు. రోజువారీ కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో పోషకాహారం అందించనున్నారు. కార్యక్రమంలో భాగంగా తండ్రులకు పోషణ పై అవగాహన కల్పించి ఈ సీ సీ ఈ డే నిర్వహించడం జరిగింది.పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి రోజు కనీసం 2 గంటలు పిల్లల ఆరోగ్యం పై పిల్లల భవిష్య పై దృష్టి సారించాలని ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొని అంగన్వాడి లో చెప్పున్న పూర్వ ప్రాథమిక విద్య తో మా పిల్ల లు నేర్చున్న కథలు,పాటలు మాకు చెప్పడం మాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అంగన్వాడి టీచర్ సునీత , పద్మ, గర్భవతులు బాలింత లు తల్లిదండ్రులు, పిల్లలు తదితరులున్నారు.

# ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- ముస్తాబైన దుర్గామాత మండపాలు
- ఈ ఏడాది ఉత్సవాలు 11 రోజులు



చేర్యాల సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):చేర్యాల మండల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చేర్యాల మండలంలో గల పలు గ్రామాలలో నిర్వాహకులు మండపాలను ప్రత్యేక అలంకరణతో ముస్తాబు చేశారు.దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిస్తారు.దేవీ నవరాత్రులు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు ఘనంగా నిర్వహించబడతాయి కానీ ఈ ఏడాది తొమ్మిది రోజుల దేవి నవరాత్రులు పదకొండు రోజులు జరగనున్నాయి. కాబట్టి ఈ శరన్నవరాత్రుల్లో మొత్తం 11 రోజులు 11 అవతారాలు దుర్గమ్మ భక్తులకు దర్శనమివ్వనుందని పండితులు చెప్తున్నారు.ఈ పదకొండు రోజులు దుర్గమ్మను 11 రూపాలలో భక్తులు పూజిస్తారు. మహిళలు, పురుషులు పదకొండు రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, నియమనిబంధనలు పాటిస్తూ అమ్మవారిని కొలుస్తారు. పదకొండు రోజుల పాటు జరిగే శరన్నవరాత్రుల సమయంలో దుర్గామాతకు అంకితమై పదకొండు రోజుల పాటు ఉపవాసాలు, ప్రత్యేక పూజలు చేస్తూ, దేవి వివిధ రూపాలను ఆరాధించి, ఆమె శక్తిని స్మరిస్తారు. భక్తులు ఈ దీక్ష ద్వారా దేవి అనుగ్రహాన్ని పొందుతారని భక్తుల విశ్వాసం. దేవి వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ... చేర్యాల మండల కేంద్రంలోని దేవి వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉత్సవాలు 11 రోజులపాటు జరుగనున్నాయని తెలిపారు.ఈ ఉత్సవాలలో అమ్మవారి పూజా కార్యక్రమాలు వేద పండితులు అంజనేయులు శర్మ



ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని 11 రోజులపాటు 11 రూపాలలో అలంకరించి దర్శనమివ్వనున్నట్లు ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.11 రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమంలో వివిధ పూజ కార్యక్రమాలు,అభిషేకాలు,సాంస్కృతిక కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో పరపతి సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు

## బహుజన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు

.... బహుజన బతుకమ్మ కమిటీ సభ్యులు నక్క మల్లేశం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి ) : తిరొక్క పూలతో ఊరంతా పండగ బతుకమ్మ పండుగ అని, బహుజన బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నందుకు మల్లుపల్లి గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన బహుజన బతుకమ్మ కమిటీ సభ్యులు నక్క మల్లేశం. సోమవారం మిరుదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఆదివారం బహుజన బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారన్నారు. బహుజన బతుకమ్మ వేడుకల్లో బహుజన బతుకమ్మ వ్యవస్థాపకురాలు విమలక్క పాల్గొన్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన బతుకమ్మ వేడుకలు కొనసాగుతాయని వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి, బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేలా చేయడమే బహుజన బతుకమ్మ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

## ముస్త్యాల వాసికి డాక్టరేట్ పట్టా



చేర్యాల సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన బంగారు భానుచందర్ డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ నుండి డాక్టరేట్ పట్టా పొందిన భానుచందర్ రంగనాథ రామాయణం, శ్రీమద్రామాయణ కల్పవృక్షముల తులనాత్మక పరిశీలన అనే పరిశోధనాంశం మీద డా.పి. వారిజా రాణి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఈ మేరకు భానుచందర్ తల్లిదండ్రులు, సోదరుడు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## చల్లగా చూడమ్మా దుర్గమ్మ



చిన్నకోడురు సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి):శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాల త్రిపుర సుందరిగా వెలుగొందిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు, మండపాల వద్దకు తరలివచ్చారు. విద్యుత్ దీపాల వెలుగులతో అమ్మవారి మంటపాలు కళకళ లాడుతున్నాయి. మండల కేంద్రంలో శ్రీ దేవి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి పదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. అదే విధంగా నేషనల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో హారతులు పట్టి, “చల్లగా చూడమ్మా దుర్గమ్మా” అంటూ నవరాత్రి భక్తి గీతాలు ఆలపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మలతో ఉత్సవాలు సందడి చేస్తున్నాయి. దసరా వరకు ఈ ఉత్సవాలు ఘనంగా కొనసాగనున్నాయి. నవరాత్రుల సందర్భంగా మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది..

# సామాజిక మాధ్యమాలలో వచ్చే ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దు

- సైబర్ మోసానికి గురై రూ.50వేలు కోల్పోయిన బాధితుడు
- బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- దుబ్బాక ఎస్సై కీర్తి రాజు వెల్లడి



**దుబ్బాక సెప్టెంబర్ , 22 (ప్రజా జ్యోతి)** వాహనానికి సంబంధించిన పెండింగ్లో ఉన్న చలానాలను కట్టేందుకు సెల్ ఫోన్ లో యాప్ ను ఇన్స్టాల్ చేసుకున్న వ్యక్తి సైబర్ మోసానికి గురై, రూ.50వేలు కోల్పోగా, వెంటనే స్పందించిన పోలీసులు, నిందితుడి ఖాతాలోని రూ.28 వేలను ఫ్రీజ్ చేసిన ఘటన దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుందని ఎస్సై కీర్తి రాజు రాజ్ తెలిపారు. సోమవారం రోజున వారు మాట్లాడుతూ.... దుబ్బాక మండలంలోని రామక్కపేట గ్రామానికి చెందిన రుద్రోజు శ్రీనివాస్ అనే వ్యక్తి వడ్రంగి పనిచేస్తుండేవాడు.ఈ నెల 3వ తేదీన తన వాట్సప్ కు వచ్చిన ఆర్టిఓ చలాన్ ఏపీకే యాప్ ఫైల్ ను చూసి, వాహనానికి సంబంధించి పెండింగ్లో ఉన్న చలానాను కట్టేందుకు ఆ యాప్ ను ఇన్స్టాల్ చేసుకున్నాడు. అనంతరం కొంత సమయం తర్వాత యాప్ ను తొలగించాడు.మరుసటి రోజు బ్యాంకుకు వెళ్లి తన ఖాతాను పరిశీలించగా, దానిలో రూ.50వేల రూపాయలు తగ్గిపోయాయి.వెంటనే స్పందించిన బాధితుడు 1930కు కాల్ చేసి, సైబర్ పోలీసులకు సమాచారం అందించాడు.వారు ఖాతాను ఫ్రీజ్ చేయడంతో రూ.28,276 లను నిలుపుదల చేశారు. అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ లోకి బ్యాంకింగ్ పేరుతో వస్తున్న మెసేజ్లకు గాని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏపీకే ఫైల్స్ గాని ఎట్టి పరిస్థితులలో ఇన్స్టాల్ చేసుకోవద్దని సూచించారు. బాధితులు సైబర్ మోసాల గురైతే, తక్షణమే 1930కి సమాచారం అందించాలన్నారు.

# బిజెపి నాయకుల్లారా ఖబర్దార్ నాలుకలను అదుపులో పెట్టుకొని మాట్లాడండి



**గజ్వేల్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)** ప్రజ్ఞాపూర్ ఊర చెరువును అక్రమంగా ఉపయోగించుకొని మీ హయాంలోనే అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు.బిజెపి నాయకుల్లారా ఖబర్దార్ నాలుకలను అదుపులోకి పెట్టి మాట్లాడండి అని మన్నె వెంకటేష్, మెతుకు సాయి బాబా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాజకీయ లబ్ధి కోసం మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రజ్ఞాపూర్ ఊర చెరువును వాడుకోవడం దుర్మార్గం మీ హయాంలోనే మీరు అవినీతి మత్తులో జోగుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలను మీ హయాంలోనే మూసి వేయడం జరిగింది మీరు గడిచిన మూడు నెలలలో మూడు పార్టీలు మారిన దరిద్రపు రాజకీయం మీది మీ రాజకీయ లబ్ధి కోసం మచ్చలేని తెల్ల కాగితం లా ఉన్న మా నాయకుని పేరు వాడితే హీరో అవుతావు అనుకున్నావేమో గాని మీకు ప్రజలు గత ఎన్నికలలోనే డిపాజిట్లు రాకుండా చేశారు. మీకు రాజకీయంగా రిటైర్మెంట్ ఇచ్చేశారు.గతంలో బట్టల మిల్లు కబ్జా, ప్రజ్ఞాపూర్ యాదవుల భూమి ఖబ్జా, చాకలి బాలయ్య షట్టర్ కబ్జా, ఆయిల్ బ్యారెల్ దొంగలు ఎవరో ప్రజలకు తెలుసని మా ప్రజ్ఞాపూర్ గ్రామాన్ని వాడుకొని రాజకీయం చేస్తే రాబోయే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా మేము హెచ్చరిస్తున్నాం, ఇప్పటికైనా మీ వక్రబుద్ధిని మార్చుకొని మీ ఎంపీ రఘునందన్ రావు తో నిధులు మంజూరు చేయించి మీ హయాంలో ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలను ఊహించిన మీరు తిరిగి కాలువలను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మల్లేశం, ఎలా వెంకటేశం, వంగరి నాగరాజు, అంకులారి ఉపేందర్ గౌడ్, క్యాసారం కృష్ణ, కాటు కళ్యాణ్, మల్లన్న మహేష్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

## ఆరోగ్య రక్షణే జాతీయ పోషణ మాస లక్ష్యం

-ఐసీడీఎస్ సూపర్వైజర్ కె.నాగరాణి




బెజ్జంకి సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి): గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని, వారి ఆరోగ్య రక్షణే "జాతీయ పోషణ మాస కార్యక్రమ" లక్ష్యమని అంగన్వాడీ సూపర్వైజర్ కె.నాగరాణి అన్నారు. ఈనెల 17వ తేది నుండి అక్టోబర్ 16వ తేది వరకు పోషణ మాస నిర్వహణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సందర్భంగా మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో "పోషణ మాస కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కె. నాగరాణి పాల్గొని మాట్లాడుతూ, చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు తీసుకునే పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల విద్యా బోధన గురించి తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాస ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, చిన్నారులు, గర్భిణీ మహిళలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పిస్తా గింజలతో రూపొందించిన దుర్గాదేవి, బతుకమ్మ అద్భుతం

భక్తితో చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు

అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు



**రాయపోల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం నాడు ఓ భక్తుడు వినూతన కళకు శ్రీకారం చుట్టి పిస్తా గింజలను మాత్రమే ఉపయోగించి 4అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా దుర్గామాత చిత్రం ప్రక్కనే బతుకమ్మ చిత్రం రెండు ఒకే దగ్గర చిత్రించి భక్తులకు కనువిందు చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ అందరికి కలగాలని కోరారు. గత 30 సంవత్సరాలనుండి ఆ భగవంతుని ఆశీస్సులతో ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించి ఆవిష్కరించానన్నారు. ప్రథమంగా ఈ సారీ పిస్తా గింజలను ఉపయోగించానన్నారు. 12 గంటలు శ్రమించి భక్తితో తయారు చేశానన్నారు. నవరాత్రులు భక్తులు భక్తి శ్రద్దలతో దుర్గాదేవిని కొలుచుకొని కోర్కెలు నెరవేర్చు కుంటారన్నారు.

## జాయింట్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి




**సిద్దిపేట, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):** పెన్షన్ మంజూరుకు సంబంధించి కలెక్టరేట్‌కు వచ్చిన వంద శాతం వికలాంగుడిపై జాయింట్ కలెక్టర్ దురుసుగా, అసహనంగా ప్రవర్తించారని వికలాంగుల హక్కుల పోరాట సమితి నేతలు ఆరోపించారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్, జిల్లా అధ్యక్షులు మొక్కపల్లి కనకరాజు, మెదక్ జిల్లా అధ్యక్షులు బాపల్లి పొందు మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. దుబ్బాక మండలం పెద్దచీకోడు గ్రామానికి చెందిన నాందిరి రవి, రెండు చేతులు కోల్పోయి వంద వికలాంగుడిగా సర్టిఫికేట్ కలిగి ఉన్నారని, ప్రభుత్వ పింఛన్ కోసం ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జేసీని కలిసి విజ్ఞప్తి చేయగా, ఆయన అసహనం ప్రదర్శిస్తూ, పెన్షన్ ప్రభుత్వం ఇచ్చినప్పుడే వస్తుంది. రాజకీయం చేస్తున్నారా? అంటూ తీవ్రంగా మందలించారని ఆరోపించారు. జేసీ బాధితుడి విన్నపాన్ని పక్కన పెట్టి దరఖాస్తుపై సంతకం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారుజేసీపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆయనను బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు ఏం. స్వరూప, ఉపాధ్యక్షులు కుమ్మరి కుమార్, కన్వీనర్ వాసు రామ్, గౌరవ అధ్యక్షులు గంగాపురం సంజీవులు, బాధితుడు నాందిరి రవి పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

-సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ
-ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో అలంకరించాలి
జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి):** జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ వాతావరణం ఉట్టిపడేలా అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో అలంకరించాలని, మున్సిపాలిటీలలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, గ్రామాలు మరియు పట్టణాలలో బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జనం చేసే చెరువులు, ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు, మైకులు ఏర్పాటు చేసి, పరిసరాలను శుభ్రపరచాలని ఆమె ఆదేశించారు. నిమజ్జనం ప్రాంతాల్లో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని కూడా సూచించారు.బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా పెయింటింగ్, షార్ట్ ఫిల్మ్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని, అన్ని ముఖ్య ప్రదేశాల్లో సౌండ్ సిస్టమ్ ద్వారా బతుకమ్మ పాటలను ప్లే చేయాలని, మహిళా రచయితల ద్వారా బతుకమ్మ ఉత్సవాలపై కథనాలను ప్రచురించాలని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలు, గ్రామీణ క్రీడలు, మహిళలచే 5కే రన్, 2కే రన్ నిర్వహించాలని, కలెక్టరేట్‌లో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ రోజున కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఉద్యోగులచే భారీ స్థాయిలో బతుకమ్మ పండుగ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలి




సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**సిద్దిపేట, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల కేటాయింపు, కోర్టు కేసుల పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎస్ రామకృష్ణా రావు, ఆర్ అండ్ బి కార్యదర్శి వికాస్ రాజ్‌లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం, జాతీయ రహదారులు మరియు హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులు వేగవంతం చేయాలని పలు సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని, టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. రహదారి నిర్మాణంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు. భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలనీ, భూసేకరణలో జాప్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కే. హైమావతి, అటవీ శాఖ అధికారి కే. శ్రీనివాసులు, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, ఆర్ అండ్ బి మరియు నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర పట్టుకుని తిరుగుతుండ్రు

- ఇచ్చింది లేదు తెచ్చింది లేదు
- -ఫామాయిల్ ఫ్యాక్టరీ ఎమోషన్
- నవశకానికి నాంది కాబోతోంది
- మాజీ మంత్రి, ఎం ఎల్ ఏ హరీష్ రావు

**- నంగునూరు, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):-** ఒక్క పని



చేసింది లేదు... అభివృద్ధి కోసం నిధులు ఇచ్చింది లేదు కానీ గత ప్రభుత్వం లో దాదాపు పూర్తి



అయిన పనులను ప్రారంభించేందుకు కాంగ్రెసోళ్ల కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎం.ఎల్.ఏ హరీష్ రావు అన్నారు. ఒకనాడు కరువు ప్రాంతంగా ముద్ర పడిన నంగునూరు మండలం గత ప్రభుత్వం తీసుకున్న అసాధారణ నిర్ణయాల వలన పచ్చని పంటలు పండే ప్రాంతంగా పరిణితి చెందిందని, ఫామాయిల్ సాగు, ఫ్యాక్టరీ ఏర్పాటుతో నవశకానికి నాంది కనుందన్నారు. నర్మెట్ట లో పామాయిల్ ఫ్యాక్టరీ పనులు పూర్తి అయ్యి ట్రయల్ రన్ కూడా విజయవంతం కావటంతో శుభసందర్భాన్ని రైతులతో కలిసి పంచుకునేందుకు శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎం ఎల్ సి లు యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్ ,మాజీ ఎం ఎల్ సి ఫారూఖ్ హుస్సేన్ లతో కలిసి ఫ్యాక్టరీ ని సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఒకనాడు ఎందుకు పనికి రావన్నా ఈ భూముల్లో నేడు ఫామాయిల్ పండుతుందంటే దాని వెనుక ఉన్న కృషి మీ అందరికి తెలుసన్నారు. కాళేశ్వరం లాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ,నాణ్యమైన విద్యుత్, రైతు బంధు, రైతు భీమా, సమయానికి నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులు వంటి మార్పుల మూలంగానే ఇలాంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. 95 శాతం పనులు గత ప్రభుత్వం లోనే పూర్తి అయినా కొద్ది పాటి పనులను పూర్తి చేసేందుకు వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు ప్రారంభోత్సవాలకు మాత్రం సిద్దంగా ఉండి కత్తెర జేబులో పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. సత్తుపల్లి, అశ్వరావుపేటల్లో మాత్రమే ఫామయిల్ సాగుకు అనుగుణంగా ఉంటే కాళేశ్వరం లో భాగంగా సిద్దిపేటలో నిర్మించిన ప్రాజెక్టుల మూలంగా వాతావరణంలో తేమ శాతం పెరిగి సాగుకు అనుకూలంగా మారిందని, నాడు ఒక్క మొక్క నాటేందుకు ఎన్నో ఇబ్బందులు పడితే నేడు ఫలితాలు చూసి ఎంతో మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, ఎకరాకు లక్షన్నర సులువుగా లాభం వస్తుందన్నారు. ఈ తోటల్లో కోకో కూడా సాగు చేస్తే అదనంగా మరో లక్ష లాభం వచ్చే అవకాశం ఉందన్నారు.ఏది ఏమైనా రైతుల సంతోషం నేడు మా సంతోషంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సతీసమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు
ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి
బతుకమ్మ ఉత్సవాలు జరుపుకోవడానికి తగిన ఏర్పాట్లు
అధికారులు, అన్ని పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం
ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు పరిశీలన
ప్రజలందరికీ బతుకమ్మ, నవరాత్రి శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలోని అమ్మవారిని సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు పరమేశ్వర్ శర్మ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి వోడి బియ్యం సమర్పించి కుంకుమ పూజ చేశారు. ప్రాంత ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు పరిశీలన: పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వర్షానికి కట్ట కోతకు గురైన ప్రాంతంలో మరమత్తులు చేయాలని ఆదేశించారు. చెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఎక్కడ ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బతుకమ్మ పండుగ హుస్నాబాద్ లో ఘనంగా జరుపుకోవాలని అందుకు సంబంధించి ఎల్లమ్మ చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు నిండుగా ఉండడంతో కట్ట లోపలికి భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, లైటింగ్, స్టేజి, సౌండ్ అనౌన్స్ మెంట్ సిస్టమ్, పోలీస్ బందోబస్తు, జాతీయ రహదారి నుండి ఎల్లమ్మ చెరువు వైపు వెళ్ళే రోడ్డులో ట్రాఫిక్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ప్రజల నుండి బతుకమ్మ పండుగ ఏర్పాట్లు తదితర అంశాలపై సలహాలు సూచనలు స్వీకరించారు. ప్రజలు చెప్పిన వాటిపై అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు కురిసాయని, పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు..బతుకమ్మ ఉత్సవాలు, దేవి నవరాత్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచనలతో సంబంధిత శాఖలు పండగలు ఉత్సవాలు జరుపుకోవడానికి అన్ని ప్రాంతాల్లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించుకుంటున్నాం అన్నారు. కాకతీయుల కాలం నుండి చారిత్రాత్మక హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ ఆలయం బతుకమ్మ పండగ ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అన్ని పార్టీల నాయకులను అధికారం పిలిచి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకున్నాం అన్నారు. బతుకమ్మ పండుగ, రామ్ లీలా, దసరా ఉత్సవాలకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుకున్నాం అన్నారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్, ఎస్సై లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి రవీందర్, ఎండి హసన్, అక్కు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న సది, దొడ్డి శ్రీనివాస్ , వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, ఎల్లమ్మ గుడి డైరెక్టర్ పెరుమాండ్ల నర్సాగౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, సాగర్, నగేష్ , రాకేష్, గట్టు సాయి , బోనగిరి రజిత, దండి లక్ష్మి, రమాదేవి ,టిఆర్ఎస్ నాయకులు ఆకుల వెంకట్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత , అన్వర్, బొల్లి శ్రీనివాస్, బిజెపి నాయకులు కొత్తపెల్లి అశోక్, తిరుమల, సరూప, పలు పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా దౌత్య సంబంధాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలం

నా తెలంగాణ కోటి రతనాల వీణ
పెట్టుబడులకు తెలంగాణ రెడ్ కార్పెట్
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** అమెరికా తో దౌత్య సంబంధాల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణకు సంబంధించి అనేక సందర్భాల్లో విదేశాల నుండి పెట్టుబడులకు ఆహ్వానిస్తుంది అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దేశానికి సంబంధించిన నియమ నిబంధనలు మనవాళ్లు చదువుకోవడానికి వెళ్లే వారికి ఆటంకం కలుగుతుందన్నారు. దౌత్య సంబంధాల్లో విదేశాంగ శాఖ ఇలాంటి నియంత్రణలు పెడుతున్నప్పుడు భారత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఇక్కడి నుండి చదువుకోడానికి వెళ్లే విద్యార్థులు ఉపాధి కొరకు వెళ్లేవారికి ఇది పెద్ద ఆటంకంగా ఎదురవుతుంది అన్నారు.అమెరికా ఇతరత్రా దేశాల్లో ఉన్నటువంటి మన మేధావులు, విద్యార్థులు మన దేశానికి సంబంధించిన 100 మంది సీఈవో లు ఇతర దేశాల్లో ఉన్నారని మీ తెలివి తేటలను ఇక్కడ పెట్టండి అని ప్రభుత్వాలు రెడ్ కార్పొరేట్ వేసి స్వాగతం పలుకుతున్నాయన్నారు. దేశాల్లో పెట్టిన పెట్టుబడి తెచ్చి ప్రభుత్వాలు మీకు అనుకూల పాలసీలు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. విదేశాల్లో ఉన్న వారంతా తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కుటుంబ కలహాలతోఆత్మహత్య చేసుకున్న యువకుడు



**రాయపోల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. బేగంపేట పోలీసులు తెలిపిన కథనం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి (36) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. గత కొద్ది రోజుల నుంచి కుటుంబ సభ్యుల మధ్య జరుగుతున్న తగాదాలకు మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో ఆదివారం సాయంత్రం 7:30 గంటలకు తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడు కుమ్మరి స్వామి భార్య కుమ్మరి రేణుక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు.

## బతుకమ్మ ఆడుకునేందుకు వీధిలైట్లు లేక ఇబ్బందులుపడుతున్న మహిళలు

బతుకమ్మలు పెట్టేతందుకు కూడా ఇబ్బందులు
బతుకమ్మ సంబరాల్లో వీధిలైట్ లేక ఇబ్బందులు పడుతున్న మహిళలు పట్టించుకోని అధికారులు



**రాయపోల్** సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూస్తే ఏం లాభం లేకుండా పోయింది. అధికారులకు ప్రభుత్వానికి పలుమార్లు చెప్పిన పట్టించుకునే నాధుడే లేడు. బతుకమ్మ పండుగ అంటేనే ఆడపడుచులకు ప్రత్యేకమైన పండుగ. తొమ్మిది రోజులు ఆడపడుచులు వివిధ రంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడుతారు. అలా బతుకమ్మ ఆడుదామంటే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు బతుకమ్మ ఆడే స్థలంలో బురదమయం ఉండడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి కానీ ప్రభుత్వం కానీ శుభ్రం చేసి మహిళలకు బతుకమ్మ ఆడుకోవడానికి సిద్ధం చేస్తారని ఎదురుచూసిన లాభం లేకుండా పోయింది. రాయపోల్ మండల కేంద్రంలోఐదో వార్డు 6 వ వార్డులో బతుకమ్మలు ఆడే కామునికంతలో వర్షం నీరు నిలిచి బురదమయంగా ఉండడంతో మొదటి రోజు బతుకమ్మ ఆడడానికి మహిళలు ఇబ్బంది పడ్డారు. అది చూసి సోమవారం కాలనీలోని మహిళలు ముందుకు వచ్చి వారే సొంత నిధులతో ఎడ్లబండి సహాయంతో డస్ట్, సిమెంట్ తీసుకొచ్చుకొని సీసీ వేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వరద నీరు లేకుండా శుభ్రం చేస్తాడు అనుకుంటే ఎవరు పట్టించుకోవడంలేదని, మేమే బతుకమ్మ ఆడుకోవడానికి సౌకర్యవంతంగా మేమే సిసి చేసుకుంటున్నామని మహిళలు తెలిపారు. గతంలో గ్రామ పంచాయతీ నుంచి వీధిలైట్లు కానీ, గడ్డి, వరద నీరు, బురద లాంటివి ఏమున్న శుభ్రం చేసి మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి సిద్ధంగా ఏర్పాట్లు చేసేవారు. ఈసారి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని మహిళలు వాపోయారు.